

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 283 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 10, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# పోరాటంలో.. కానరాని పక్షపాతం !






ఫలాలు ఆశించని పోరాటం

సామాన్యుల హక్కుల ఫలితాల కోసం పోరాడుతూనే ఉంటాం

అవమానాలను తట్టుకోవాలంటే ఆత్మగౌరవంతో బతకాలి

సమాజ నిర్మాణానికి సాహసవంతమైన శక్తి కలిగిన పోరాటదారులు కావాలి

భారత రాజ్యాంగాన్ని బతికించుకోవాలని పోరాడుతూనే ఉన్నాం

ఎవరికి నచ్చిన ఎవరికి నచ్చకపోయినా పోరాటంలో మార్పులు ఉండవు

సమస్య చిన్నదా పెద్దదా సందేహం లేదు పోరాటమే ఉన్నత మార్గం

వ్యాసాలు రాయడం "నా" ధర్మం పాటించడం
పాటించకపోవడం పాలకులు,అధికారుల ఇష్టం

మా పోరాటాలలో స్వార్థం లేదు మా పోరాటాలకు తిరుగులేదు

ఆత్మగౌరవంతో బ్రతుకుతాం ఆత్మవిశ్వాసంతో పోరాడుతాం : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఆస్తుల సంపాదకులకు ఆత్మగౌరవ పోరాటదారులకు భూమికి ఆకాశానికి ఉన్నంత వ్యత్యాసం ఉంటుందని డాక్టర్ బరిగెల శివ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం మరో తరం తలపించే ఉద్యమాలను కొనసాగించక తప్పదన్నారు.ప్రభుత్వాలు మొండిపట్టితో ఉండి దివ్యాంగులకు న్యాయం చేయకపోవడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పక్షాన మొట్టమొదట పోరాటం కొనసాగించింది జై భీమ్ సంస్థ అని గర్వపడతామన్నారు.దివ్యాంగుల సంక్షేమానికి దిక్కెవరు అనే వ్యాసంతో మొదలైన దివ్యాంగుల పోరాటం ఉద్యమంల తలపోయబడుతూ ఉరుములు,

- మిగతా 2లో..



## జర్నలిస్టులను బెదిరిస్తే ఐదేళ్ల జైలు

రూ. 50,000 జరిమానా

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులు, పాత్రికేయుల భద్రతకు సంబంధించి సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఇకపై జర్నలిస్టులను తిట్టినా, బెదిరించినా, లేదా దాడి చేసినా సంబంధిత వ్యక్తులకు ఐదేళ్ల వరకు కఠిన కారాగార శిక్షతో పాటు కనీసం ?50,000 జరిమానా విధిస్తామని గురువారం స్పష్టం చేసింది. ఓ కేసు విచారణ సందర్భంగా కోర్టు ఇచ్చిన ఈ తీర్పు పాత్రికేయ వర్గాల్లో విస్తృత చర్చకు దారి తీసింది. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభమని, వారికి భద్రత కల్పించడం ప్రతి పౌరుడి మరియు ప్రభుత్వాల బాధ్యత అని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. ఈ తీర్పు వల్ల జర్నలిస్టులు భయాందోళనలేకుండా తమ వృత్తి నిర్వహించే అవకాశముంటుంది. ప్రజలకు వాస్తవాలు, నిజమైన సమాచారం చేరేలా మార్గం సుగమం అవుతుంది. రాజకీయ నాయకుల నుండి, లేదా ప్రభావవంతుల నుండి వచ్చే ఒత్తిళ్లను ఎదుర్కొనేందుకు రక్షణ లభిస్తుంది. జర్నలిస్టు సంఘాల నేతలు, సీనియర్ జర్నలిస్టులు ఈ తీర్పును హర్షిస్తూ, ఇకపై మీడియా స్వేచ్ఛను అణగదొక్కే ప్రయత్నాలు తగ్గుతాయి. వృత్తి నిర్వహణలో జర్నలిస్టులు నిర్భయంగా ముందుకు సాగవచ్చు అని వ్యాఖ్యానించారు. తాజా తీర్పుతో జర్నలిస్టుల భద్రతకు చట్టపరమైన రక్షణ మరింత బలపడింది.

## హిమాచల్ వరద ప్రాంతాల్లో.. ప్రధాని ఏరియల్ సర్వే

తోణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని

2



## వేగంగా శాసనమండలి పునరుద్ధరణ పనులు

పరిశీలించిన గుత్తా సుఖేందర్,స్పీకర్ గడ్డం ప్రసాద్ రావులు

2



## భారత ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ విజయం

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్



భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఘనవిజయం సాధించారు. మొత్తం 781 మంది సభ్యులకుగాను 767 మంది పార్లమెంట్ సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించారు. ఎన్నికల్లో ఉపరాష్ట్రపతి పదవికి కావలసిన మెజార్టీ ఓట్లు 377 కాగా, రాధాకృష్ణన్ 452 ఓట్లు సాధించి స్పష్టమైన ఆధిక్యంతో గెలిచారు. విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పరాజయం పొందారు. ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి ఆకాశీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. పోలింగ్ ప్రక్రియ దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం ఉదయం ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలను ప్రకటించారు. ఇక దేశానికి కొత్త ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# పోరాటంలో కానరాని పక్షపాతం

మొదటి పేజీ తరువాయి

మెరుపులు,కురిసేలా బలపడుతుందన్నారు.అవినీతి అక్రమార్కులను ఎదిరించడంలో నిలదీయడంలో కుల మత భేదం ఏమీ లేకుండా బంధుత్వం కలుపుకోకుండా నిజాయితీగా నిక్కార్సుగా నిస్వార్ధంగా పోరాటాలు చేస్తున్నామని గర్వంగా చెప్పారు.జై భీమ్ సంస్థ ఆరంభం నుంచి పోరాటాలకు త్యాగాలకు సేవలకు నిలయంగా నిలయంగా మలుచుకున్నానని ఎలాంటి రాగద్వేషాలకు పోకుండా భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షించడం కోసం నిరంతరమైన పోరాటాలను కొనసాగిస్తున్నామన్నారు.వ్యక్తిగతంగా ఎంతో నశించిపోతున్నప్పటికిని ఆత్మగౌరవంతో ఆత్మవిశ్వాసంతో సమాజం బాగోగుపట్ల నిస్వార్ధమైన పోరాటాలు చేస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు.పత్రికా వ్యాసాలు రాయడం ఎడిటర్ గా నా ధర్మంగా భావిస్తానన్నారు అందులోని సమస్యల పరిష్కారాలను పట్టించుకోవడం పట్టించుకోకపోవడం పాలకులు అధికారుల ఇష్టంగా భావిస్తామన్నారు.సమాజానికి మేలు చేయాల్సిన వారు పట్టించుకుంటారని సమాజాన్ని నిర్వీర్యం చేయాల్సిన వాళ్లు వదిలేస్తారని స్పష్టం చేశారు.రాజకీయాల పలుకుబడితో రాజకీయ సంఘవిద్రోహు శక్తులు ఎక్కువైపోతున్నారని వాళ్ళతోపాటు అధికార హోదాలో కొనసాగుతున్న ప్రతి అధికారి ఏదో ఒక ప్రభుత్వ ప్రజాప్రతినిధిని అడ్డం పెట్టుకొని సమాజ నిర్మాణానికి వ్యతిరేకమైన పాలనను కొనసాగిస్తున్నందున పత్రిక యజమానిగా నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యపై వ్యాసాలు రాస్తూనే పోరాటాలు చేస్తున్నానన్నారు.భారత రాజ్యాంగాన్ని బతికించుకోవడం కోసం అలుపెరుగని పోరాటాలను కొనసాగిస్తూ ప్రభుత్వాలు తలపెట్టే భారత రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో జై భీమ్ సంస్థ చేస్తున్న పోరాటం దేశ స్థాయిలో కొనసాగుతున్నందుకు గర్వపడుతున్నామన్నారు.నిరుద్యోగుల బతుకులు బాగుపడాలని పోరాడుతున్నామన్నారు.ఉన్నత విద్య ఉన్నోళ్ల పాలు కాకుండా పేదోల్లకు దక్కే విధంగా పోరాటాలు చేస్తున్నామన్నారు.మతవిద్వేషాలపై జై భీమ్ సంస్థ చేస్తున్న పోరాటం మరి ఎవరు చేయలేకపోవడం సాహసంగా భావిస్తామన్నారు.ఇతర మతాలపై జరుగుతున్న దాడులను ఒంటరి సాహసంతో పోరాటాలు చేస్తుండడం సమాజం గమనిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.మెడికల్ విద్యార్థులకు న్యాయం జరగాలని స్థానికత మీద నిరంతరమైన వ్యాసాలు రాసి మెడిసిన్ విద్యార్థుల తల్లిదండ్రుల మెప్పులు పొందామన్నారు.చివరకు హై కోర్టు స్థానికతపై నాలుగు సంవత్సరాలు స్థానిక ప్రాంతంలో చదవాలని తీర్పునివ్వడం జై భీమ్ సంస్థ పోరాట ఫలితంగా భావిస్తామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకింత శ్రద్ధ తీసుకొని న్యాయస్థానంలో ప్రభుత్వం గెలిచే విధంగా స్థానికతపై కౌంటర్ దాఖలాలు చేసి పేద మెడికల్ విద్యార్థులకు సహకరించిందన్నారు.ప్రభుత్వ వ్యవస్థలో జరుగుతున్న అవినీతి దోపిడిపై నిరంతర పోరాటయుద్ధం చేస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అక్రమార్కులను నియంత్రించుటలో పూర్తిగా విఫలమైందని ప్రభుత్వ వ్యవస్థలన్ని విచ్చలవిడి దోపిడీకి అవినీతి సొమ్ము సంపాదనకు మరిగిపోయాయని వాటిని ఎండగడంలో జై భీమ్ సంస్థ ఇంచుమించు 500 పైన వ్యాసాలు రాసిందని గర్వపడుతున్నామన్నారు.గ్రూప్ వన్ నిర్వహణపై ధ్వజమెత్తి మొట్టమొదటిసారిగా ఆశావాహులకు లబ్ధి జరిగే విధంగా పోరాటం చేసింది జై భీమ్ సంస్థ అన్నారు కోరం లోపం కొంపలార్పునందా!...... మొదలుకొని అనేకమైన సాంకేతిక వ్యాసాలు రాయడం వల్ల నేడు తెలంగాణ ఉన్నత న్యాయస్థానం గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలను రద్దు చేయడం విశేషంగా భావిస్తున్నామన్నారు.సాంకేతిక పరమైన అంశాలను దృష్టిలో పెట్టుకొని ఎవరికీ తలొగ్గకుండా పోరాటాలు చేస్తుండడం జై భీమ్ సంస్థ లక్ష్యంగా భావిస్తానన్నారు.గ్రూప్ వన్ బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సిబిఐకి అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా గ్రూప్ వన్ కేసును సిబిఐకి అప్పగించి నిజాయితీలు నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.ఆదిశగా ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని గ్రూప్ వన్ బాధితులకు రక్షణగా నిలవాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ నేత మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బాధ్యత తీసుకొని గట్టిగా నిలబడగలిగితే బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాజకీయ అవకాశవాదులను ఎండగట్టడంలో జై భీమ్ ఎక్కడలేని పోరాటాలు చేస్తుందని గర్వంగా చెప్పారు.భారతదేశ భవిష్యత్తుపై నిరంతర రాతలతో ఒంటరి పోరును కొనసాగించుతున్నందున అనేక బెదిరింపులు అనేక మానసిక దాడులు ఎదుర్కొంటున్నామని సామాన్యులు మొదలుకొని ధనికుల్లాగా అసాంఘిక శక్తుల బెదిరింపులకు మానసిక దాడులకు బెదిరిపోయే జర్నలిస్టులం కాదన్నారు.కన్నీళ్లను కడుపులో దాచుకొని కష్టపడే మనస్తత్వం కలిగిన జర్నలిస్టులుగా జై భీమ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులుగా సమాజంలో ఆత్మవిశ్వాసంతో ఆత్మగౌరవంతో జీవిస్తుండడం నా జన్మ ధన్యంగా భావిస్తానన్నారు.విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యతోపాటు పరిశోధక విద్య కొనసాగిస్తున్న విద్యార్థుల కోసం వాళ్ళ భవిష్యత్తు నిర్మాణం కోసం వాళ్లకు జరుగుతున్న అన్యాయాల పట్లా అనేక అవమానాలను నిందలను భరిస్తూ వాళ్ల పక్షాన నిలబడి ఒంటరి పోరాటయుద్ధం చేస్తున్నామన్నారు.రాజకీయంలో అక్రమంగా పెడుతున్న కేసుల పరంపరను అంతు చూసేందుకు జై భీమ్ సంస్థ ఎక్కడ జంకకుండా పోరాడుతుందన్నారు.ప్రభుత్వ వ్యవస్థలు నిర్వీర్యం కాకుండా రక్షణగా అండగా నిలుస్తున్నామని వాటికోసం కష్టపడి పోరాడుతున్నామన్నారు.రెవెన్యూ చట్టాలపై సామాన్య ప్రజలకు రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రెచ్చిపోయి కొట్లాడుతుండడాన్ని పోరాట యోదుల్లా భావిస్తామన్నారు.అవినీతిపరులపై బంధు ప్రీతి లేకుండా పోరాడుతున్నందుకు సొంత సామాజిక వర్గం ఇతర సామాజిక వర్గాలలో గల అవినీతిపరులతో బేధాభిప్రాయాలను శత్రుత్వాలను భరిస్తూ తట్టుకుంటున్నామే తప్ప పోరాటం మాత్రం ఆపడం లేదన్నారు.అక్రమాలను ఎండగట్టడంలో జై భీమ్ సంస్థ అంచనాలకు మించి పోరాడుతుందని అక్రమార్కుల అంచున నిలుస్తున్న పచ్చ మీడియాను సైతం వదలకుండా పోరాటం చేస్తున్నానన్నారు.పోరాటంలో ఇతరులకు దక్కాల్సిన ఫలితాలను ఆశించాలి గాని ఫలాలను ఆశించకూడదని అందుకోసమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించుకున్న జై భీమ్ నినాదాన్ని ప్రజల గుండెచప్పుడుగా పెట్టుకొని మోస్తున్నామన్నారు.మా ప్రాణాలకు ప్రమాదాలు పొంచి ఉన్నాయని తెలిసినప్పటికీ జై భీమ్ సంస్థ పోరాటాలలో వాడి వేడి ఎక్కడా తగ్గదన్నారు.క్రైస్తవ ఆస్తులను కాపాడడంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను దళితులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ పోరాటం చేయడంలో జై భీమ్ సంస్థ శక్తికి మించి పది రేట్లుగా పనిచేస్తుందని అందుకు వ్యవస్థ యజమానిగా నా బాధ్యతను నెరవేరుస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు.నేను ఒక్కడినే కావచ్చు గాని కొన్ని కోట్ల మందిని ప్రభావితం చేయడంలో నా కళానికున్న శక్తి నా కళానికున్న పొగరు నా కళానికున్న పదును నా కళానికున్న నిజాయితీ నా కలానికున్న ఆత్మవిశ్వాసం నా కళానికున్న ఆత్మగౌరవం నా కళానికున్న విశ్వాసంతో కూడిన తలపోగరు ఎంతటి వారినైనా ఏ ప్రభుత్వాన్నైనా ఎదిరించగలదనే ధైర్యం నమ్మకం విశ్వాసం తనకు పుష్కలంగా ఉన్నాయని అందుకోసం నిరంతరమైన పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు.నా సొంత సామాజిక వర్గపు సంపన్నులు కూడా ముందుకు వచ్చి ఆదుకోలేని దీనస్థితిలో నా వ్యవస్థను నేనే నడుపుకుంటున్నానని నాకు సహకరిస్తున్న నా బంధుమిత్రులకు స్నేహితులకు జై భీమ్ సంస్థ కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని మనస్పూర్తిగా హామీ ఇస్తున్నాను అన్నారు.

# సంఘ్‌తో ఆరంభమైన రాజకీయ జీవితం

**బిజెపిలో అత్యంత సీనియర్‌గా..నమ్మకస్తుడిగా పేరు రాధాకృష్ణన్ ను ఎంపిక చేసి..గెలిపించిన ఎన్‌డిఎ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9(జై భీమ్ న్యూస్):**

బలమైన సంఘ్ నేపథ్యమున్న తమిళనాడు నేత సి.పి.రాధాకృష్ణన్ భారత 17వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. పార్టీకి అత్యంత విధేయుడిగా పేరుంది. ధన్‌ఖడ్ రాజీనామాతో ఏర్పడిన ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవడానికి భాజపా ఆయన్ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో నిలిపి గెలిపించింది. 1957 అక్టోబర్ 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో సి.కె.పొన్నుస్వామి-జానకి దంపతులకు రాధాకృష్ణన్ జన్మించారు. రాధాకృష్ణన్ 16 ఏళ్ల వయసులో తొలిసారి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, భారతీయ జన సంఘ్ సంస్థలతో కలిసి పనిచేశారు. ఆయన 1974లో సంఘ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ- సభ్యుడిగా కూడా వ్యవహరించారు. ఆ తర్వాత భాజపాను స్థాపించడంతో దానిలో చేరారు. 1998 లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు కోయంబత్తూర్ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ టికెట్‌పై పోటీ-చేసి 1.5 లక్షల ఆధిక్యంతో విజయం సాధించారు. డీఎంకే నేత రామనాథన్‌ను నాడు ఓడించారు. ఆ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి గెలిచిన ముగ్గురు భాజపా ఎంపీల్లో రాధాకృష్ణన్ కూడా ఒకరు. రాజకీయ మార్పుల కారణంగా 1999లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆయన 55,000 ఓట్ల మెజార్టీతో గెలిచారు. రెండు సార్లు అటల్ బిహారీ వాజ్‌పేయీ సర్కారులో కేంద్ర మంత్రి అవకాశం త్రుటిలో చేజారింది. నాటి ప్రధానికి సన్నిహితుడిగా ఆయనకు పేరుంది. ఐరాస 58 సెషన్‌లో పాల్గొన్న పార్లమెంటరీ బృందంలో ఆయన సభ్యుడు. 2003 అక్టోబరులో ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించారు. మానవీయ, విపత్తు సహా సమన్వయంపై నాడు మాట్లాడారు. 2004 తర్వాత నుంచి ఆయన తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించలేదు. భాజపా తమిళనాడు శాఖకు ఆయన 2004, 2007లో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. రాధాకృష్ణన్ సేవలను గుర్తించిన మోదీ సర్కారు 2023లో ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమించింది. దాదాపు ఏడాదిన్నర అక్కడ పనిచేసిన తర్వాత గతేడాది మార్చిలో తమిళసై సౌందర రాజన్ రాజీనామాతో తెలంగాణ, పుదుచ్చేరి బాధ్యతలను ఆయనకే అప్పగించారు. కానీ, జులైలో ఆయన్ను మహారాష్ట్రకు పూర్తి స్థాయి గవర్నర్‌గా నియమించారు. మిగిలిన రాష్ట్రాల బాధ్యతలను ఇతరులకు అప్పగించారు. ఆయన కాలేజీ సమయంలో టేబుల్ -టెన్నిస్ ఛాంపియన్. బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌ను పూర్తి చేశారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడం అధికార ఎన్డీయేను ఇబ్బందికి గురి చేసింది.ఈ నేపథ్యంలో పార్టీకి అత్యంత నమ్మకస్తుడైన రాధాకృష్ణన్‌ను ఆ స్థానం భర్తీ చేసేందుకు ఎంపిక చేశారు.

# వేగంగా శాసనమండలి పునరుద్ధరణ పనులు

**పరిశీలించిన గుత్తా సుఖేందర్,స్పీకర్ గడ్డం ప్రసాద్ రావులు**

**హైదరాబాద్,సెప్టెంబర్ 9(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణములోని పాత అసెంబ్లీ పనులు చురుకుగా సాగుతున్నాయి. దీనిని మండలిగా మార్చేందుకు పునరుద్ధరణ పనులు చేపట్టారు. తెలంగాణ శాసన పరిషత్ భవనం (హెరిటేజ్ బిల్డింగ్) పునర్నిర్మాణ పనులను తెలంగాణ శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, పరిషత్ డిప్యూటీ- చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే సమయంలో హెరిటేజ్ భవనం అయినందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న సమావేశాలు ఈ భవనంలో నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనులను పరిశీలించడానికి వస్తారని, పనులలో ఎలాంటి జాప్యం చేయకుండా , వేగంగా పూర్తిచేసి శాసన మండలి అధికారులకు అప్పగించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆర్అండ్ బి



అధికారులు, అగాఖాన్ సంస్థ ప్రతినిధులతో అసెంబ్లీ స్పీకర్ చాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే

**తోణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9(జై భీమ్ న్యూస్):**

భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్ల సాయం ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందాల నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మోదీ తెలిపారు. అనంతరం పంజాబ్‌లో పర్యటించారు.

# రాధాకృష్ణన్‌కు చంద్రబాబు, పవన్ అభినందనలు

**అమరావతి,సెప్టెంబర్ 9(జై భీమ్ న్యూస్) :**

భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికై-నసీపీ రాధాకృష్ణన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. జాతికి సేవ చేసేందుకు వచ్చిన అవకాశంలో ఆయన విజయం సాధిస్తారని నమ్ముతున్నట్లు సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక విలువలను కాపాడటంలో ఆయనకు ఉన్న అపారమైన అనుభవం ఉపయోగపడుతుందని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. భారత ఉపరాష్ట్రపతిగా ఎన్ని-కై-నందుకు సి.పి.రాధాకృష్ణన్ కు ఏపీ విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన అపార అనుభవం, రాజనీతిజ్ఞత, ప్రజా సేవ పట్ల నిబద్ధత మన దేశాన్ని ఎంతో సుసంపన్నం చేస్తాయన్నారు. జ్ఞానం, గౌరవంతో ప్రజలకు సేవ చేయడంలో ఆయన గొప్ప విజయం సాధించాలని కోరుకుంటు-న్నట్లు- నారా లోకేష్ తెలిపారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ఆయన అపార అనుభవంతో దేశానికి సేవ చేస్తారని అన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌లో 400 శాస్త్రవేత్తల సేవలు

**ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడి**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9(జై భీమ్ న్యూస్) :**

ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మంది శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడించారు. ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరును పరిశీలిస్తూ.. జాతీయ భద్రత అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాల సమాచారాన్ని అందించినట్లు- చెప్పారు. దిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేశాయన్నారు. అవసరమైన సమాచారాన్ని అందించాయి. 400లకు పైగా శాస్త్రవేత్తలు 247, పూర్తి సమయం పనిచేశారు. భూ పరిశీలన, కమ్యూనికేషన్ కు సంబంధించిన ఉపగ్రహాలన్నీ సంపూర్ణ సేవలందించాయని పేర్కొన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7700 క్షేత్రస్థాయి పరీక్షలు పూర్తిచేశామన్నారు. మరో 2300 పరీక్షలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. జాతీయ భద్రత, సరిహద్దు సంక్షోభం వంటి సమయాల్లో అంతరిక్ష రంగం కీలకంగా వ్యవహరిస్తుందన్న విషయం ఆపరేషన్ సిందూర్ సమయంలో మరోసారి స్పష్టమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో విస్తృతంగా డ్రోన్లు, మందుగుండు సామగ్రి భారీ స్థాయిలో వినియోగించడం, దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్‌తీర్ వంటి రక్షణ వ్యవస్థ సామర్థ్యాలను పరిశీలించడంలోనూ ఇస్రో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఇందుకు సంబంధించి ఆయా శాఖలతో పనిచేస్తోంది.

# ప్రజావాణికి వెల్లువెత్తిన దరఖాస్తులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 9(జై భీమ్ న్యూస్):**

ప్రజాభవన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం ప్రజావాణి కార్యక్రమంలో మంగళవారం 311 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో గృహ సంబంధిత దరఖాస్తులు 85, పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 76 దరఖాస్తులు, రెవెన్యూ శాఖ కు సంబంధించి 50 దరఖాస్తు లు వచ్చాయి. ప్రవాసి ప్రజావాణి లో మూడు వినతి పత్రాలు సమర్పించారు. ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తు లు వచ్చాయని ప్రజావాణి అధికారులు తెలిపారు.

## సంపాదకీయం

# స్థానిక సమరంపై మీనమేషాలు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది. తెలంగాణలో మాత్రం ఈ నెలాఖరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్ల పంచాయితీ తేలకపోవడంతో ప్రభుత్వం వెనకాముందూ ఊగిసలాడుతోంది. ఎపిలో మాత్రం ఇంకా ఎలాంటి అడుగు పడడం లేదు. ఇటీవల పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నిక మాత్రం పెద్ద ఎత్తున జరిపించారు. నిజానికి గ్రామాలను బలోపేతం చేయాలంటే సర్పంచ్‌లే కీలకం. కానీ గ్రామాలను బలోపేం చేసే విశగా ప్రభుత్వాల కార్యాచరణుండడం లేదు. గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని రాజధాని నుంచి పాలిస్తున్నారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కాకుండా ప్రభుత్వాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. సిఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లగా అడుగులు వేస్తున్నా.. అనేక జటిల సమస్యలకు పరిష్కారం చూపేదిశగా పాలన సాగాల్సి ఉంది. అనేక గ్రామీణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే సమయంలో విపక్ష బిఆర్ఎస్ కేవలం విమర్శక పాత్రకే పరిమితం అయ్యింది. తమ పదేళ్ల పాలన వైఫల్యాలపై సమాధానం ఇవ్వడం లేదు. కాళేశ్వరం, ఇ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ కావచ్చు..అప్పులు కావచ్చు.. వ్యవస్థలను భ్రష్టు పట్టంచడం కావచ్చు.. ధరణిపేరుతో దోపిడీ కావచ్చు...భూములను చెరపట్టడం కావచ్చు..ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక సమస్యలపై నిత్యం వస్తున్న విమర్శలను పట్టించుకోకుండా అతితెలివితో ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయి. సర్పంచ్, మండలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తోన్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయడం లేదు. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపడితే బాగుండేది. అలాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలకు వలసలు తగ్గుతాయి. పట్టణాలపై భారం పడదు. గ్రామాల్లో విద్య,వైద్యం, సాగు,తాగునీ టి సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించాలి. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు,సర్పంచ్‌లు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించడంవల్ల ఇంతకాలం గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగలేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టించారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగించారు. ఎన్నికైన సర్పంచ్‌ల ను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించ కుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిం చడంతో గ్రామాలు సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్దం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్దం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ద తక్కువనే చెప్పాలి. చెత్తను వీదుల్లో పడేయడం, కాలువల్లో పడేయడం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై బాధ్యత లేకుండా పోయింది. చెత్త ఎత్తేయడం అధికారుల పని అన్న భావనలో ప్రజలు ఉన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగాలి. చైతన్యం చేయాలి. గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.

## బాసరలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**బాసర,సెప్టెంబర్9(జై భీమ్ న్యూస్):**

బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్22వ తేది నుంచి దసరా మహోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 3వ తేది వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు గురించి చర్చించారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలు, వివిధ మండపాలకు ప్రతి ఏడాది మాదిరిగానే విద్యుత్‌దీపాలతో అలంకరించాలని అందుకు సంబంధించి పనుల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు,అక్షరాభ్యాసాలకు లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఇవో తెలిపారు.

# ప్రతిభకు వేదికగా హసన్‌పర్తి కళా ఉత్సవం





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హసన్‌పర్తి మండల పరిధిలోని పి.ఎం.శ్రీ జెడ్పీ హెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి కళా ఉత్సవ పోటీలు ఘనంగా నిర్వహించారు. మొత్తం 12 విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ "విద్యార్థులు కళల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి. కళలు విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారు ఎంచుకున్న రంగంలో ప్రోత్సహించాలి" అని సూచించారు.

**విజేతల జాబితా..**

మ్యూజిక్ సోలో: కె.రమ్యశ్రీ టీజీఆర్ఎస్, హసన్‌పర్తి

ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్: బి.జాన్ వెస్లీ పి.ఎం.శ్రీ జెడ్పీ హెచ్ఎస్ బాలికల పాఠశాల

శాస్త్రీయ నృత్యం: ఏ.హర్షిత టీజీఆర్ఎస్, హసన్‌పర్తి

జానపద నృత్యం: కె.సహస్ర టీజీఆర్ఎస్, హసన్‌పర్తి

థియేటర్ ఆర్ట్స్: జే.సాయి ప్రియ టీమ్ కేజీబీవీ, హసన్‌పర్తి

విజువల్ ఆర్ట్స్: ఎం.మహశ్రీ కేజీబీవీ, హసన్‌పర్తి

విజువల్ ఆర్ట్స్: కె.రాహుల్ చంద్ జెడ్పిహెచ్ఎస్, భీమారం

సాంప్రదాయక కథ వచనం: హెచ్.బిందు కేజీబీవీ, హసన్‌పర్తి

ఈ విజేతలు జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీల్లో (ఈ నెల 12వ తేదీ) పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, శ్రీదేవి, శ్రీధర స్వామి, నితిన్, శ్రీధర్, లీలావతి, చైతన్య, సిఆర్పీలు రాజ్‌కుమార్, రజిని కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య పీజీ పట్టాను పొందిన డాక్టర్ అషిత

**పేద ప్రజలకు వైద్య సేవలు అందించే**

**మహా గొప్ప భాగ్యాన్ని అందుకున్న డాక్టర్ అషిత**

**తండ్రికి తగ్గ తనయి**

**తండ్రీ కూతుర్ల వృత్తులు వేరైనా సేవా మార్గం ఒక్కటే**



**అయినవోలు జై భీమ్ న్యూస్ :-**

వైద్య పీజీ విద్యను పూర్తిచేసుకుని పీజీ పట్టాను పొందిన నిమ్మాని అషితను పలువురు అభినందించారు.ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు కుమార్తెయైన అషిత డాక్టర్ పీజి పట్టాను పొందడం కుటుంబంలో ఎక్కడ లేని ఆనందం వెల్లి విరిసింది.కూతురు ఉన్నతమైన డాక్టర్ పీజీ పట్టా పొందడం, ఎంతో కష్టపడి చదువుకోవడం పేద బిడ్డలకు పేద ప్రజలకు వీలైనంత వైద్యం చేయడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసుకునే విధంగా కుటుంబంలోని సేవాగుణం చిన్నప్పటి నుండే అలవర్చుకోవడం ఆషిత ప్రత్యేకతకు నిదర్శనం.తండ్రి ప్రముఖ న్యాయవాది కూతురు ప్రముఖ వైద్యురాలుగా తండ్రి అంతటి పేరును సంపాదించుకోవడమే కాకుండా ప్రత్యేకమైన గుర్తింపు సాధించుకోవడం కోసం వైద్య వృత్తిని పేద ప్రజలకు అంకితం చేసే విధంగా ఆయురారోగ్యాలతో ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం.వైద్య పీజీపట్టాను పొందిన అషిత జనరల్ సర్జరీ పీజీ పట్టాను పాండిచ్చేరి వైద్య విశ్వవిద్యాలయం నుండి పొందుకోవడం జరిగింది.బిజీ పట్టాను పొందిన డాక్టర్ ఆషితను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు కళాశాల యాజమాన్యం పలువురు ప్రముఖులు మనస్ఫూర్తిగా అభినందించారు.

# హవాలా మార్గంలో నైజీరాయాకు డబ్బు

## ఈగిల్ దాడుల్లో 3కోట్ల పైచిలుకు డబ్బు స్వాధీనం

**హైదరాబాద్,సెప్టెంబర్ 9(జై భీమ్ న్యూస్):**

పలు రాష్ట్రాల్లో( తెలంగాణా ఈగల్ టీం స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. ముంబై, డిల్లీ, రాజస్థాన్, అహ్మదాబాద్, పుణె, హైదరాబాద్, గోవా ప్రాంతాల్లో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి నైజీరియా సహా ఇతర దేశాలకు హవాలా ద్వారా నగదు పంపేందుకు సహాకరిస్తున్న 20మందిని అరెస్ట్ చేసింది. నిందితులు మనీ లాండరింగ్ కు పాల్పడుతూ విదేశాల్లో ఉన్న డ్రగ్ డాన్లకు సహకరిస్తున్నట్లు- తేల్చారు. వీరంతా డ్రగ్స్ విక్రయాల ద్వారా వచ్చిన సొమ్మును నైజీరియా తరలిస్తున్నట్లు- గుర్తించారు. 20 మంది నిందితుల నుంచి ఇప్పటి వరకూ రూ. 3 కోట్ల 84 వేల హవాల డబ్బును స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. హైదరాబాద్ లో డ్రగ్స్ ను అరికట్టడానికి తెలంగాణ ప్రభుత్వం ఈగల్ టీ-ంను ఏర్పాటు- చేసిన సంగతి తెలిసిందే. ఇటీ-వల హైదరాబాద్ కేంద్రంగా ఫార్మా ముసుగులో పలు కంపెనీల్లో పెద్ద ఎత్తున డ్రగ్స్ తయారీ చేస్తున్న ముఠాను పోలీసులు చేధించారు. ఇక్కడ డ్రగ్స్ తయారు చేసి పలు రాష్ట్రాలు, దేశాలకు సరఫరా చేస్తున్నట్లు- తేల్చారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు



**ధర్మసాగర్. జై భీమ్ న్యూస్**

ధర్మసాగర్ మండలంలోని ధర్మసాగర్ గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ధర్మసాగర్ ఎస్సై షేక్ జానీ పాషా తమ సిబ్బందితో గ్రామ శివారులో రైడ్ చేయగా పేకాట ఆడుతున్న ఏడుగురిని వ్యక్తులను పట్టుకోవడం జరిగినది. వారి వద్ద నుండి పేకాట ముక్కలు ఒక లక్ష 18,400 రూపాయల నగదు నాలుగు టు విల్లర్స్ ఏడు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై నరసింహారావు, ఎస్సై దిలీప్ మరియు సిబ్బంది సంజయ్ కుమార్, రాఘవేందర్, మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ కమలాపూర్ పోలీసులు దాడి.. 5 మంది అరెస్ట్

**ఇన్స్పెక్టర్ హరికృష్ణ**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

కమలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో టాస్క్ ఫోర్స్ పోలీసులు పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకున్నారు. మదడి శ్రీరాం రెడ్డి పౌల్ట్రీ ఫార్మ్, గూడూరు గ్రామంలో కార్డులు ఆడుతున్నట్లు సమాచారం అందిన నేపథ్యంలో దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుండి నగదు రూ.22,500/-, మొబైల్ ఫోన్లు 5 స్వాధీనం చేసుకోవసడం జరిగిందని, వస్తువులను తదుపరి చర్యల కోసం కమలాపూర్ పోలీసులకు అప్పగించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్ముతున్న వ్యక్తిపై పీడీ యాక్ట్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన మెహదీపట్నం ప్రాంతానికి చెందిన ముద్దంగుల ఆదిత్య పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను పరకాల ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి.. కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ పరకాల పోలీసులకు గత జూన్ 6 తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ముఠా నుండి పోలీసులు సుమారు 63లక్షల622 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడుపై గతంలోను నిందితుడిపై మట్టెవాడ పోలీస్ స్టేషన్ మూడు కేసులు, పరకాల పోలీస్ ఒక కేసు నమోదు కాబడ్డాయి. ఎవరైనా రైతన్నలను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పురుగు మందులను విక్రయిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.



# లంబాడీల రిజర్వేషన్‌పై కుట్రలు మానుకోవాలి





**ఉద్రిక్తంగా లంబాడీల ఆత్మగౌరవ మార్చ్**
**లంబాడీ రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, డా గుగులోత్ రాజు నాయక్.**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

లంబాడీల రిజర్వేషన్ పై కుట్ర చేస్తున్న మాజీ ఎంపీ సోయం బాపూరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మానుకోవాలని లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, డా.గుగులోతు రాజు నాయక్ పిలుపునిచ్చారు. ఈరోజు హనుమకొండ నక్కలగుట్ట తాను నాయక్ విగ్రహం వద్ద లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన లంబాడి ఆత్మగౌరవ మార్చ్ లో వారు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ 342 ద్వారా 1976లో ఎస్టీ జాబితాలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు, రాష్ట్రపతి ముద్ర ద్వారా ప్రత్యేక బిల్ చేసి ప్రత్యేక భాష, వేషం, సంస్కృతి, సాంప్రదాయాలు, తండాలను ఏర్పాటు చేసుకొని ఉన్న లంబాడీలను ఎస్టి జాబితాలో ఇందిరాగాంధీ నాయకత్వంలో చేర్చారని కావాలని రాజకీయ కుట్రతోనే అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపూరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని ఇందులో లంబాడీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజ్యాంగాన్ని నమ్ముకుని ఈ దేశ మూలవాసులుగా ఉన్న లంబాడీలు స్వతంత్ర ఉద్యమంలో, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో, రైతాంగ సాయుధ పోరాటంలో, ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలను అర్పించి కొట్లాడి ముందు వరుసలో ఉన్నారని గుర్తు చేశారు. స్వాతంత్రానికి ముందు తెలంగాణ ప్రాంతం నిజాం స్టేట్ లో ఉండడంవల్ల ఆంధ్ర ప్రాంతం మద్రాస్ రాష్ట్రంలో ఉండడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి 1948 ఆపరేషన్ పోలో తర్వాత విమోచనం రావడం వల్ల లంబాడీలు ఎస్టీ జాబితాలో చేర్చే విషయంలో తప్పిదం జరిగిందని 25 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్టీలను కించపరుస్తూ పిటిషన్లు దాఖలు చేసి లంబాడి ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతూ అయోమయానికి గురిచేయడం సరైన విధానం కాదని హెచ్చరించారు. ఈ లంబాడి ఆత్మగౌరవ మార్చ్ కు వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల నుంచి మండలాల నుంచి అనేకమంది లంబాడీలు కదిలి వచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సీనియర్ నాయకులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఉదయ్ సింగ్, ఆంగోత్ భద్రయ్య, కెలోతు బిక్షపతి నాయక్, లకవతు రవీందర్ నాయక్, అశ్విన్ రాథోడ్, దుంగ్రోతు కిషోర్ నాయక్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు వెంకట్ నాయక్, రమేష్ నాయక్, అశోక్ నాయక్, కునుసోతు మురళి నాయక్,విజయ్ నాయక్, భూక్య రాజు నాయక్, డాక్టర్ చందు నాయక్, హేమ నాయక్ కరెంట్ గిరిజన జేఏసీ అజ్మీరా శ్రీరామ్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాలోత్ రమేష్ నాయక్, రమేష్ రాథోడ్,కుర్ర శోభన్,మంత్రు నాయక్, సుభాష్ నాయక్,పోరిక రాహుల్, జగన్ నాయక్,వాలు నాయక్,సంతోష్ నాయక్,రాయల్ లంబాడీ విజయ్, గోపాలపూర్ అధ్యక్షులు జవహర్ నాయక్, కేయూ తిరుపతి, అనూష అజ్మీరా, బానోతు శిరీష, నవ్యశ్రీ, సంగీత, ఆర్ట్స్ కళాశాల అనిల్ , కెడిసి కళాశాల నవీన్ నాయక్, బోడ నరసింహ,భూక్యా భద్ర,దీన్ దయాల్నగర్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపు 1 మెయిన్స్ ఫలితాలను రద్దుపై తెలంగాణ హైకోర్ట్ తీర్పు నేపథ్యంలో కేయూలో ఏబీవీపీ ప్రెస్ మీట్

**మీడియా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు**
**గ్రూపు -1 పరీక్షలపై సిబిఐ ఎంక్వయిరీకి ఏబీవీపీ డిమాండ్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గ్రూపు 1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు. రాజకీయ నాయకుల పునరావాస కేంద్రంగా టీజీ పి ఎస్ సి, వాటాలు పంచుకోవడంలో నేతలు, అధికారులు బిజీ... ప్రభుత్వాలు మారితే టీఎస్ పి ఎస్ సి పేరు టీజీ పి ఎస్ సిగా మారింది తప్పితే బోర్డు తీరులో మార్పు రాలేదు. నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నది. వెంటనే టీజీ పి ఎస్ సి బోర్డును రద్దు చేయాలి. గ్రూపు 1 పరీక్షల పూర్తి ఎపిసోడ్ పై సిబిఐ విచారణకు ప్రభుత్వం ఆదేశించాలి. తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ యువత ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలి. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు ఉబ్బటి హరికృష్ణ, విశ్వవిద్యాలయ సెక్రెటరీ జ్ఞానేశ్వర్, ఆల్ యూనివర్సిటీ కో కన్వీనర్ సతీష,వరంగల్ ఉపాధ్యక్షుడు డా అగపాటి రాజు కుమార్, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్, ఫణీంద్ర,జాయింట్ సెక్రటరీ శివంజి, చరణ్,సంజీవ్ , అఖిల్,సాయి, సాగర్, రాజు, సాయి తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



# పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా కాళోజి జయంతి ఉత్సవాలు






**జై భీమ్ న్యూస్ వరంగల్**

ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్ తో పాటు ఏ.ఓ, ఏసీపీలు, ఆర్.ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

# ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ ని స్టేషన్ సిబ్బంది మొక్క అందజేసి సాదరంగా ఆహ్వానించారు. తరువాత కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రత, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధి నిర్వహణపై సమీక్ష జరిపారు. స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరు, కేసుల నమోదు ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, స్థానిక కాలనీల పరిస్థితులు, రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీల జాబితా తదితర అంశాలపై ఇన్‌స్పెక్టర్ షుకూర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సీపీ మాట్లాడుతూ సిబ్బంది ప్రజలతో మరింత సమన్వయంతో వ్యవహరించి, సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. సీపీతో పాటు సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏఎస్పీ శుభమ్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో 600 గజాల కబ్జా స్థలం స్వాధీనం

**హైడ్రా ఆపరేషన్‌లో పార్క్ స్థలానికి రక్షణ**

హైదరాబాద్,సెప్టెంబర్ 9(జై భీమ్ న్యూస్):హైడ్రా ఏర్పాటైన నుంచి హైదరాబాద్ లో ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తోంది. కబ్జాకు గురైన కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి రక్షిస్తోంది. గచ్చిబౌలిలో రూ.11 కోట్ల విలువైన 600 గజాల స్థలాన్ని కబ్జాదారుల నుంచి సెప్టెంబర్ 9న కాపాడినట్లు- హైడ్రా ప్రకటించింది. తెలంగాణ సెక్రటేరియట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ-కి చెందిన 24 ఎకరాల లే అవుట్‌లో పార్కుల కోసం కేటాయించిన స్థలాన్ని అక్రమంగా అమ్మారని హైడ్రాకు ఫిర్యాదు వచ్చింది. ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా ఆక్రమణలను తొలగించి పార్కు స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు- చేసింది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు- చేసి పార్కు స్థలాలుగా గుర్తించింది. అక్రమంగా అమ్మకాలు, కొనుగోళ్లు జరిపిన వారిపై విచారణ మొదలు పెట్టింది. ఎవరు అమ్మారు, ఎవరు కొనుగోలు చేశారనే దానిపై దానిపై దర్యాప్తు చేస్తోంది. ఇంకా ఎన్ని స్థలాలు అక్రమంగా అమ్మినారో గుర్తించి కేసులు నమోదు చేయనుంది హైడ్రా. ఇటీ-వలే ఆగస్టు 25న జూబ్లీహిల్స్ లో వంద కోట్ల విలువ చేసే భూమిని హైడ్రా కాపాడింది. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ-కి ప్రజావసరాల కోసం ఉద్దేశించిన భూమి 20 ఏళ్లుగా కబ్జాకు గురైందని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపిన హైడ్రా అక్రమ నిర్మాణాలను తొలగించింది. మొత్తం వంద కోట్ల రూపాయల విలువైన 2 వేల గజాల స్థలాన్ని కాపాడారు హైడ్రా అధికారులు.

# పండ్లు, కూరగాయల సాగులో జిల్లా రైతులను ప్రోత్సహించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వివిధ శాఖల అధికారులు, మహిళా సమాఖ్య అధ్యక్షులతో జిల్లాలో పండ్లు, కూరగాయల సాగు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో పండ్లు, కూరగాయల సాగులో జిల్లా రైతులను ప్రోత్సహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలలతో జిల్లాలో పండ్లు, కూరగాయల సాగు, వాటి అమ్మకాలు, ఇతర ప్రాంతాల నుండి ఎంతెంత వస్తుంది, పట్టు పరిశ్రమ, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ... జిల్లాలో ఎక్కువ విస్తీర్ణంలో వరి సాగు అవుతుందని, చాలామంది రైతులు వరి సాగుకే మొగ్గు చూపిస్తున్నారని అన్నారు. ఫ్రూట్స్, వెజిటబుల్స్ కు ఎప్పుడు కూడా మంచి మార్కెట్ ఉంటుందని, ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకోకుండా జిల్లాలోనే ఫ్రూట్స్, వెజిటబుల్స్ సాగు అయ్యే విధంగా అధికారులు రైతులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఫ్రూట్స్, వెజిటబుల్స్ ను మహిళా సమాఖ్యల ద్వారా ఒక బ్రాండింగ్ చేస్తూ లాభాలా బాటలో పయనించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కొంత భూమిని లీజుకు తీసుకుని పట్టు సాగు చేయాలని సూచించారు. మహిళా సమాఖ్య ద్వారా కందులు కొనుగోలు చేసిన అనంతరం ప్రాసెస్ చేసిన తరువాత పప్పు అమ్మకాలు సాగించాలన్నారు. మహిళా సమాఖ్య, మహిళా ఎఫ్ పీఓలకు మార్గనిర్దేశం చేస్తూ లాభాలు పొందే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. డిఆర్డిఎ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్యల ద్వారా దాల్ మిల్ నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో ఫ్రూట్స్, వెజిటబుల్స్ సాగయ్యే విధంగా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలుపైనే కాకుండా ఫ్రూట్స్, వెజిటేబుల్స్ మార్కెటింగ్ చేయడం పై ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, మహిళా సమాఖ్యలు లాభాల బాటలో పయనించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి అనసూయ, మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఇతర అధికారులతో పాటు ఐనవోలు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.



# మట్టేవాడ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి



**పోలీస్ సిబ్బంది సూచనలు చేసిన సీపీ**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం మట్టవాడ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ ముందు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రెసెప్షన్ సిబ్బంది, స్టేషబ్ సిబ్బంది పనితీరుతో పాటు, పోలీస్ స్టేషన్ లో అత్యధికంగా నమోదు అయిన కేసులు, స్టేషన్ పరిధిలోని కాలనీ ల వివరాలను పోలీస్ కమిషనర్ ఇన్స్ స్పెక్టర్ కరుణాకర్ ను అడిగి తెలుసుకున్నారు. సీపీ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏఎస్పీ శుభం వున్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటానికి అగ్నికణం : చాకలి ఐలమ్మ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



భూమి బుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటానికి అగ్నికణంగా వెలిగిన చాకలి ఐలమ్మ, అణగారిన వర్గాల ఆత్మగౌరవ పోరాటానికి చిహ్నంగా నిలిచారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కృష్ణాపూర్ గ్రామంలో జన్మించి, చిన్న వయసులోనే వివాహం అయినప్పటికీ ఆర్థిక ఇబ్బందులు, కులవృత్తి ఆధార జీవనం మధ్య ఆమె ధైర్యంగా ముందుకు వచ్చారు. 1940%-%44 కాలంలో విసునూరు ప్రాంతంలో దేశ్ముఖులు, రజాకారుల అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండాను ఎగరేశారు. "ఈ భూమి నాది, పండించిన పంట నాది" అంటూ శివాంగిలా గర్జించి దొరల గుండెల్లో భయాన్ని నింపారు. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు ఉద్యమంలో చురుకుగా పాలుపంచుకున్న ఐలమ్మ, రైతాంగం, అట్టడుగు వర్గాల హక్కుల కోసం ఆఖరి శ్వాస వరకు పోరాటం సాగించారు. తన కుటుంబం అనేక నష్టాలు చవిచూసినా, ఎర్ర జెండాను ఎప్పుడూ వదల్లేదు. ఆమె పోరాటం వల్ల వేలాది మంది రైతులకు భూమి లభించగా, లక్షల ఎకరాల భూమి పునర్వ్యవస్థీకరణ జరిగింది. 1985 సెప్టెంబర్ 10న చివరి శ్వాస విడిచినా, చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు నేటికీ స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. ఆమె ఒక్క మహిళ కాదు, ఒక ఉద్యమం. డా. పర్లపల్లి శ్రీశైలంకాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం.

# ఎన్ఎస్ఎస్ ప్రీ ఆర్డీ క్యాంపుకు ఎంపికైన కేయూ మహిళా ఇంజనీరింగ్ విద్యార్థిని



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ సిఎస్ఇ బ్రాంచ్ విద్యార్థిని అక్షయ పొన్నం ఎన్ఎస్ఎస్ ప్రీ ఆర్డీ క్యాంపుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, అకుట్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ బి. వెంకట్రాం రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భిక్షాలు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూర్పాటి వెంకటేష్, సూపరిండెంట్ పి. రచన, వీరు నాయక్ అభినందనలు తెలిపారు. అభ్యాసంతో పాటు సామాజిక సేవా రంగంలో ప్రతిభ కనబరుస్తూ, విశ్వవిద్యాలయానికి గౌరవం తీసుకువచ్చిన అక్షయ పొన్నం భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# పాట్నా-ఢిల్లీ మధ్య వందేబారత్ స్లీపర్ ట్రైన్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్9(జై భీమ్ న్యూస్):**

వందేభారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైలును భారతీయ రైల్వేశాఖ ప్రారంభించ నున్నది. ఢిల్లీ నుంచి పాట్నా మధ్య తొలి వందేభారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు ఆ శాఖ ఏర్పాట్లు- చేస్తున్నది. ఈ రైలు ప్రయాగ్‌రాజ్ మీదుగా వెళ్తుంది. అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వందేభారత్ స్లీపర్ రైలును ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ భావిస్తున్నట్లు- తెలుస్తోంది. నవంబర్ 22వ తేదీన ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగుస్తుంది. అయితే ఆ తేదీలోగానే ఎన్నికల కమిషన్ ఎన్నికల పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. నవంబర్ 15లోగా ఎన్నికలు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటి వరకు కేవలం డే జర్నీ వందేభారత్ రైళ్లను మాత్రం నడుస్తున్నాయి. అయితే వందేభారత్ స్లీపర్ రైళ్ల వల్ల రాత్రి జర్నీ కూడా సుఖంగా సాగనున్నది. దీపావళి సీజన్ సందర్భంగా ఆ రైళ్లను ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి.

# తెలంగాణ ప్రజల గుండె చప్పుడు

**ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "తెలంగాణ భాషకు గౌరవం తెచ్చిన మహనీయుడు కాళోజీ. నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన ప్రజాకవి, తెలంగాణ ప్రజల గుండె చప్పుడు ఆయనే" అని అన్నారు. తెలుగు విభాగాధిపతి ఎస్. మధు మాట్లాడుతూ, "ఒక్క సిరా చుక్కతో లక్షల మెదళ్లకు కదలిక తీసుకువచ్చిన కవి కాళోజీ. 'పుటుక నీది చావు నీది బతుకంతా దేశానిది' అంటూ దేశశ్రేయస్సు కోసం బ్రతికిన తెలంగాణ ఉద్యమ నాయ కుడు" అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, అధ్యాపకులు డా. లక్ష్మీకాంతం, రామారత్నమాల, ప్రొ. బి. సునీతలు ప్రసంగించి కాళోజీ కవిత్వంలోని ప్రజా స్ఫూర్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె. రాజేశ్వరి, డా. యుగంధర్‌తో పాటు బోధన%-%బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. భాగంగా నిర్వహించిన వక్తృత్వ, చిత్రలేఖనం, కవితా రచన పోటీల్లో విద్యార్థులు రుచిత, శృతి, నవ్య, భార్గవి, త్రైసిన్, తబస్సుమ్ బహుమతులు అందుకున్నారు.

# 2028లో బీసీ ప్రభుత్వమే లక్ష్యం

**వరిపల్లి అనిల్ కుమార్**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



తెలంగాణలో బీసీలకు రాజకీయంగా న్యాయం జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర బీసీ జేఏసీ యూత్ ఫోర్స్ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో త్వరలో బీసీల కోసం ఒక కొత్త రాజకీయ వేదిక ఏర్పాటవుతుందని తెలిపారు. "2028లో బీసీ ప్రభుత్వ ఏర్పాటే మా ముఖ్య లక్ష్యం. ప్రస్తుతం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వం బీసీ ప్రజల్లో విశ్వాసాన్ని రేకెత్తిస్తోంది. బీసీలకు స్వరాజ్యం కావాలంటే రాజకీయ అధికారమే మార్గం" అని అనిల్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీల జనాభా అధికంగా ఉన్నప్పటికీ, రాజకీయ ప్రాతినిధ్యం తక్కువగా ఉందని, ఇకపై ఆ పరిస్థితిని మార్చేందుకు బీసీ యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఉచిత విద్య-వైద్యమే ప్రజల శరణ్యం

**అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

పాలకుల వినాశనకర విధానాలతో ప్రజల అభివృద్ధికి ఉచితంగా అందించాల్సిన విద్య, వైద్యం కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీగా మారాయని, ఫలితంగా పేద, మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున అన్నారు. అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల సందర్భంగా, విద్య%-%వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం బోధన్ పిఆర్టియు భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ మోసిన్, మల్యాల అనిల్ అధ్యక్షత వహించారు.ప్రధాన అతిథులుగా హాజరైన గడ్డం నాగార్జున, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ... 1991 ఆర్థిక విధానాల తర్వాత ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ పేరుతో ప్రభుత్వ విద్యా వైద్య రంగాలను క్రమంగా నీరుగార్చారని, బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం ద్వారా పేద ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సదుపాయాలు దూరమైపోయాయని, ప్రైవేటు విద్యాసంస్థలు, ఆసుపత్రులు విపరీతమైన ఫీజులు వసూలు చేస్తున్నా వాటిపై పట్టించుకునే నాధుడు లేడని, విమర్శించారు. విద్య%-%వైద్య రంగాల్లో కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయాలని, ప్రజల ఆరోగ్యం%-%విద్య ప్రభుత్వ భాధ్యతగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విద్య, వైద్య రంగాలను ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏ ఐ పి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, వికలాంగుల జిల్లా అధ్యక్షుడు రాములు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య బోధన్ డివిజన్ కార్యదర్శి తోట సంగీత, ఏ ఐ ఎఫ్ డి ఎస్ నాయకులు నాగేంద్ర, శశాంక్, దుర్గ, శివ, నిఖిల్ తదితరులు పాల్గొని మాట్లాడారు.


# అక్రమ ఇసుక ట్రాక్టర్లు సీజ్ కేసు నమోదు

**పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్**

**ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు**

**పాలకుర్తి. జై భీమ్ న్యూస్**

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం నుండి, పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్ కుమార్ కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో కిషోర్ రక్ష హెల్త్ స్క్రీనింగ్ - మెడికల్ క్యాంపు

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేట పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేడు డాక్టర్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో కిషోర్ రక్ష హెల్త్ స్క్రీనింగ్, మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో ప్రతి విద్యార్థిని వైద్యులు పరీక్షించి, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి తగిన చికిత్సలు అందించారు. అవసరమైన సందర్భాలలో ప్రభుత్వ ఉన్నత దవాఖానలకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. "ఆరోగ్యమే మహాభాగ్యం. విద్యార్థులు దేశ సంపద. వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాతా%-%శిశు సంరక్షణ, పౌష్టిక ఆహార పథకాలు, ముఖ్యంగా పోషణ్ అభియాన్ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి" అని ఆయన వివరించారు. ఆహారంలో పోషక విలువల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఆశా, ఆరోగ్య, అంగన్వాడీ కార్యకర్తలు నిరంతరం అవగాహన కల్పిస్తున్నారని, విద్యార్థులు టాక్ %-% టెస్ట్ %-% ట్రీట్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల



మేరకు వరంగల్ జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతిగృహాలలో ప్రతి మూడు నెలలకోసారి కిషోర్ రక్ష స్క్రీనింగ్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రక్తహీనత సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పౌష్టిక ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సి.ఓ. కొరనేల్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ అడ్డాగా భారీగా డ్రగ్స్ రాకెట్!



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

హైదరాబాద్ శివార్లలోని చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా నడుస్తున్న భారీ మాదకద్రవ్యాల రాకెట్‌ను ముంబై పోలీసులు ఛేదించారు. ఓ రసాయన ఫ్యాక్టరీ ముసుగులో నిషేధిత డ్రగ్స్ తయారీ జరుగుతుందని గుర్తించిన పోలీసులు, మెరుపు దాడి నిర్వహించి రూ. 12,000 కోట్ల విలువైన ఎండీ (మెఫెడ్రోన్) డ్రగ్స్ మరియు ముడి రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు.

**రహస్య ఆపరేషన్ ముఠా బోరుబండ..**

మీరా–భయందర్, వసాయి–విరార్ పోలీసు బృందాలు కొన్నాళ్లుగా ఓ డ్రగ్స్ ముఠా కదలికలపై నిఘా పెట్టాయి. వారాలపాటు గూఢచారులను రంగంలోకి దించి, ముఠా మూలాలు హైదరాబాద్‌లోని చర్లపల్లిలో ఉన్నట్లు నిర్ధారించారు. సమాచారం మేరకు, పోలీసులు స్థానిక ఫ్యాక్టరీపై అకస్మాత్తుగా దాడి చేసి ఉత్కంఠభరిత ఆపరేషన్ సాగించారు.

**వాఘ్దేవి ల్యాబ్స్ ముసుగులో డ్రగ్ తయారీ..**

వాఘ్దేవి ల్యాబ్స్' పేరిట నకిలీ లైసెన్స్‌తో నడుస్తున్న ఈ ఫ్యాక్టరీలో అత్యాధునిక పరికరాలతో భారీ స్థాయిలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఆపరేషన్‌లో ఫ్యాక్టరీ యజమాని, రసాయన నిపుణుడు శ్రీనివాస్, అతని సహచరుడు తానాజీ పాతే, ఒక విదేశీయుడు సహా మొత్తం 12 మందిని అరెస్ట్ చేశారు.

**స్వాధీనం చేసిన సాక్ష్యాలు...**

ప్రాథమికంగా 100 గ్రాముల ఎండీ డ్రగ్

రూ. 25 లక్షల నగదు


32,000 లీటర్లకు పైగా రసాయనాలు

భారీ ఉత్పత్తి యూనిట్లు

**దేశవ్యాప్త సరఫరా నెట్వర్క్...**

ఈ ఫ్యాక్టరీలో తయారైన మాదకద్రవ్యాలను మహారాష్ట్రతో పాటు అనేక రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు దర్యాప్తులో బయటపడింది. హైదరాబాద్ కేంద్రంగా ఇంత పెద్ద నెట్వర్క్ నడుస్తుండటం కలకలం రేపింది. ప్రస్తుతం ఈ కేసులో ఇంకా ఎవరెవరికి సంబంధాలున్నాయన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## రూ. 4లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మహిళా అధికారి



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఏసీబీ వరుస దాడులు చేసినా లంచగొండీల తీరులో మార్పు కనిపించడం లేదు. తాజాగా నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మణి హారిక రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. ఓ ప్లాట్‌కి సంబంధించిన ఎల్ఆర్ఎస్ అనుమతి కోసం రూ. 10 లక్షల లంచం డిమాండ్ చేసి, రూ. 4 లక్షలు స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అధికారుల బృందం ముందుకు రాగానే మణి హారిక కంటతడి పెట్టిన ఘటన అక్కడివారిని ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రజల కోసం ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064 ఫోన్ చేయాలని అధికారులు తెలిపారు.

## అల్లు బిజినెస్ పార్కులో పెంట్ హౌజ్ నిర్మాణం

హైదరాబాద్,సెప్టెంబర్9(జై భీమ్ న్యూస్):

ఒకవైపు పుష్ప 2 వివాదం ముగిసింది అనుకునేలోపే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అల్లు ఫ్యామిలీకి మరో షాక్ తగిలింది. ఇటీవల అమ్మ మరణించి బాధలో ఉన్న ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌కి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఉన్న ఆయనకు చెందిన అల్లు బిజినెస్ పార్క్‌పై ఈ చర్యలు తీసుకున్నారు. ఈ భవన నిర్మాణానికి నాలుగు అంతస్తుల వరకు మాత్రమే జీహెచ్ఎంసీ అనుమతులు ఇచ్చింది.. అయితే, తాజాగా భవనంపై అదనంగా ఒక పెంట్‌హౌస్‌ను నిర్మించారని అధికారులు ఇటీవలే గుర్తించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అనుమతులు లేని ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చివేయకూడదో వివరించాలని కోరుతూ సర్కిల్–18 అధికారులు అల్లు అరవింద్‌కు షోకాజ్ నోటీసు పంపారు. అల్లు ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు కేంద్రంగా ఉండనున్న ఈ అల్లు బిజినెస్ పార్క్ నిర్మాణ పనులు 2023 నవంబర్‌లో ప్రారంభమయ్యాయి.

## శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్ష ఫీజు నోటిఫికేషన్

డి.సురేష్ కుమార్, పరీక్షల నియంత్రణ అధికారి శాతవాహన విశ్వవిద్యాలయం




హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

శాతవాహన విశ్వవిద్యాలయం ఎల్.ఎల్.బి 4వ సెమిస్టర్, ఎల్.ఎల్.ఎం 2వ %డ% 4వ సెమిస్టర్ పరీక్షల ఫీజు గడువును ప్రకటించింది. పరీక్షలు అక్టోబర్‌లో జరగనున్నాయని అధికారులు తెలిపారు. ఫీజు చెల్లింపు చివరి తేదీ: 18-09-2025 లేట్ ఫీజు (రూ.300): 22-09-2025 వరకు.. విద్యార్థులు సమయానికి పరీక్ష ఫీజు చెల్లించాలని, ఆలస్యాలు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం అధికారిక వెబ్‌సైట్ చూడవచ్చు లేదా ఆయా కళాశాలలను సంప్రదించవచ్చునని డి. సురేష్ కుమార్, పరీక్షల నియంత్రణ అధికారి ప్రచార విభాగం శాతవాహన విశ్వవిద్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.

## ములుగు జిల్లాలో గీత కార్మికులకు కాటమయ్య కిట్ల శిక్షణ

ములుగు జిల్లా జై భీమ్ న్యూస్


జంగాలపల్లి ఎల్లమ్మగుడి వద్ద గీత కార్మికులకు కాటమయ్య కిట్ల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జంగాలపల్లి గౌడ సొసైటీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్ గీత కార్మికులకు శిక్షణనిచ్చి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గీత కార్మికునికి ఉచితంగా కాటమయ్య కిట్లు అందజేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. త్వరలోనే ములుగు జిల్లాలోని ప్రతి గీత కార్మికుడికి ఈ కిట్లు అందజేయనున్నట్లు తెలిపారు. గౌడ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ.. గీత కార్మికులు చెట్లపై ఎక్కి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు తరచూ జరుగుతున్న నేపథ్యంలో, గౌడ జాతి ముద్దుబిడ్డ ఐఏఎస్ బూర వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలోనే కాటమయ్య కిట్లు రూపుదిద్దుకున్నాయని అన్నారు. ఇటీవల నల్గొండలో ఒక గీత కార్మికుడు చెట్టు మీద చిక్కుకున్నా, తోటి కార్మికులు ప్రాణాలు కాపాడారని గుర్తుచేశారు. త్వరలోనే ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపన కమిటీని జంగాలపల్లి గౌడ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ నెల 15వ తేదీన కలెక్టర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు, అనంతరం మంత్రి సీతక్కకి కూడా అభ్యర్థన అందజేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ గౌడ సంఘ అధ్యక్షులు మొండయ్య గౌడ్ మాట్లాడుతూ జంగాలపల్లి సెంటర్ లేదా ములుగు జిల్లా కేంద్రంలో స్థలం కేటాయిస్తే మా సొసైటీ స్వయంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. జంగాలపల్లి గౌడ సొసైటీ ఉపాధ్యక్షులు దూలం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా, సమాజ ప్రయోజనార్థం పాపన్న విగ్రహ నిర్మాణం కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాటమయ్య కిట్ల శిక్షకులు గుండెబోయిన రవి గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ శిక్షణ ఇచ్చారు. గౌడ సంఘ శ్రేణులు, స్థానిక నాయకులు, గీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రజల బాధలే కాళోజీ గొడవ కాళోజీ తెలంగాణ ధిక్కార స్వరం

దాస్యం వినయ్ భాస్కర్





హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ముందుగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజల బాధలే కాళోజీ గొడవ, ఆయన కవిత్వం తెలంగాణ ధిక్కార స్వరం. కాళోజీ నారాయణరావు జీవిత చరిత్ర, తెలుగు ప్రాముఖ్యతను వివరించిన తీరు అమోఘం. తెలుగు భాష, తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయాలు" అని అన్నారు. అలాగే, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాళోజీ విజ్ఞాన కేంద్రం నిర్మించమని చెప్పి 300 గజాల స్థలం కూడా ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో పెద్ద ఎత్తున కాళోజీ కళాక్షేత్రం నిర్మించడం సాధ్యమైంది అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను కవితల రూపంలో వ్యక్తపరిచి తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు చివరి శ్వాస వరకు కృషి చేసిన కాళోజీని తరతరాలు గుర్తుంచుకుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, విద్యార్థి నాయకులు సహా పలువురు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న లారీ

ఖమ్మం,సెప్టెంబర్9(జై భీమ్ న్యూస్):

ఖమ్మం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారు. ఎర్రుపాలెం మండలంలోని తక్కెళ్లపాడు గ్రామ సమీపంలో లారీ ఢీకొని బైక్ పై వెళుతున్న భార్యాభర్తలు మృతి చెందారు. ఈసంఘటన మంగళవారం చోటు-చేసుకుంది. మృతులు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గని ఆత్కూర్ గ్రామానికి చెందిన దామినేని శ్రీనివాసరావు (54), దామినేని రజిని కుమారి(50)గా గుర్తించారు. వీరు తక్కెళ్లపాడు నుండి బైక్ మీద ములుగుమాడు వైపు వెళ్లే క్రమంలో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులను నిరంతరం మోసగిస్తున్న ప్రభుత్వం






**విద్యార్థుల హక్కులు రక్షించబడే వరకు పోరాడుతూనే ఉంటాం**
**పోరాటాలు చేస్తేనే హక్కులు కల్పిస్తామంటే ప్రజా ప్రభుత్వం ఎలా అవుతుంది**
**విద్యార్థుల పక్షాన నిలువ లేని ప్రజాప్రతినిధులు**
**విద్యార్థులకు అన్యాయం చేస్తున్న సీఎం రాజీనామా చేయాలి**
**ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్న ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

విద్యార్థుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల హక్కులను రక్షించుకోవడం కోసం ఐక్య ఉద్యమాలు కొనసాగించాల్సిన అవసరం సమయం ఆసన్నమైందని ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మందనరేష్ అన్నారు.పేద విద్యార్థుల పట్ల పక్షపాతిగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం విద్యార్థుల వ్యతిరేకిగా పనిచేస్తుందని తీవ్రంగా విమర్శించారు.ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున బీమారంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియామ్బెర్స్మెంటే స్కాలర్షిప్స్ నీ విడుదల చేయాలనీ ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ విద్యార్థుల ఓట్లతో ,విద్యార్థుల తల్లిదండ్రులఓట్లతో గెలిచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రములో అధికారంలోకి రావడం జరిగింది అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు విద్యార్థులకు ఫీజు రియాంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకుండ విద్యార్థుల జీవితాలతో సీఎం రేవంత్ రెడ్డి చెలగాటం ఆడటం చాలా బాధాకరం అని మంద నరేష్ అన్నారు ప్రతి పక్షంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థుల ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తా విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేస్తా అని హామీ ఇవ్వడంతో విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నమ్మి ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీనీ తెలంగాణ రాష్ట్రములో అధికారంలోకి తీసుకొచ్చారని మంద నరేష్ అన్నారు తెలంగాణా రాష్ట్రానికి సీఎంగా రేవంత్ రెడ్డి అయ్యాక పూర్తిగా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని కనీసం విద్యాశాఖ కి మంత్రినీ నియమించకపోవడం సిగ్గుచేటని మంద నరేష్ అన్నారు విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసుకొని పై చదువులకు వెళ్లాలంటే విద్యార్థులకు ఫీజురియాంబర్స్మెంట్ స్కాలర్షిప్లను ప్రభుత్వం ఇవ్వకపోతే ప్రైవేట్ విద్యాసంస్థలలో చదువుకున్న విద్యార్థులకు ప్రైవేట్ యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు మధ్యలోనే చదువులు ఆపాల్సిన పరిస్థితులు వచ్చాయని మంద నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులంటే సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకు చిన్నచూపనీ అన్నారు ప్రభుత్వ హాస్టల్స్ లో చదువుకుంటున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన భోజనం విద్యను అందించడంలో విఫలం అయ్యిందని నరేష్ అన్నారు జిల్లాలో స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్స్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలనీ మంద నరేష్ అన్నారు తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థులకు ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విద్యార్థుల సత్తా ఏంటో చూపిస్తామని సీఎం స్పందించి విద్యార్థులకు న్యాయం చేయకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని మంద నరేష్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏభిఎస్ఎఫ్ నాయకులు ఇప్ప భరత్ ఉదయ్ ప్రసాద్ శ్రీకాంత్ మధు అశోక్ ఈశ్వర్ గోవింద్ రాజు నందు శ్రీనివాస్ దేగ ప్రశాంత్ జీవన్ శ్రావణి నవ్య అఖిల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

# ప్రాణాలు పోతున్న పట్టింపు లేని ప్రభుత్వం

**యూరియా అవస్థలు చిన్న పిల్లల ప్రాణాలను సైతం తోడుస్తున్నాయి**
**రైతుల కష్టాలకు కేంద్ర బిందువులుగా మారిన ఎరువుల కేంద్రాలు**
**ఎక్కడా కనపడని ప్రజా ప్రతినిధులు**
**రైతుల గోడు పట్టించుకునేది ఎవరు**
**ఎరువులను కల్పించేదెవరు**
**జ్వరం వచ్చిన చిన్నారికి సిరప్ తాగిస్తూ యూరియా కోసం పడిగాపులు కాస్తున్న మహిళా రైతు**
**హన్మకొండ జిల్లా పరకాల రైతు వేదిక వద్ద ఘటన**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పరకాలలోని రైతు వేదిక వద్ద మంగళవారం రైతుల దుర్భర జీవన స్థితిని ప్రతిబింబించే హృదయవిదారక దృశ్యం వెలుగుచూసింది. పంటలకు అత్యవసరంగా అవసరమైన యూరియా ఎరువు కోసం క్యూలో నిలబడి ఉన్న ఒక మహిళా రైతు, తన చిన్నారికి జ్వరం రావడంతో ఒడిలో కూర్చోబెట్టుకొని సిరప్ తాగించాల్సిన పరిస్థితి నెలకొంది.

**ఎరువుల కొరత.. రైతుల వేదన..**

మండలంలోని అనేక గ్రామాల నుంచి రైతులు ఉదయం తొందరగా వచ్చి రైతు వేదిక వద్ద క్యూలో నిలుస్తున్నారు. గంటల తరబడి ఎదురు చూసినా, సరిపడా సరఫరా లేక నిరాశకు గురవుతున్నారు. "పంటల కోసం ఎరువులు తప్పనిసరి. ఇవి లేకపోతే విత్తనాలు వృథా అవుతాయి, కాబట్టి ఇంతకీ మాకోసం కష్టపడాల్సిందే" అని అక్కడ ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

**మహిళా రైతు దృశ్యం కలచివేసింది..**

ఒకవైపు చిన్నారి ఆరోగ్యం గురించి ఆందోళన, మరోవైపు పంటల కోసం ఎరువులు తెచ్చుకోవాలనే భారం ం ఈ రెండింటి మధ్య ఆ మహిళా రైతు పడిన పరిస్థితి అక్కడ చూసిన వారిని కలచివేసింది. "ఇంటి పనులు, పిల్లల సంరక్షణతో పాటు పొలంలో కష్టాలు మాకే ఎక్కువ. ఇప్పుడు యూరియా కోసం ఇంత అవస్థ పడాల్సి వస్తోందా?" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వంపై రైతుల ప్రశ్నలు..**

రైతులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఎదురవుతుందని, ప్రభుత్వం తగిన ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలావుతున్నదని ఆరోపించారు. "రైతు బంధు, రైతు బీమా చెబుతారు. కానీ రైతు బతకడానికి కావాల్సిన ఎరువులు అందించలేరా?" అని ప్రశ్నించారు.

**రైతు సంఘాల డిమాండ్**

ఈ ఘటనపై స్థానిక రైతు సంఘాల నాయకులు స్పందిస్తూ, వెంటనే యూరియా సరఫరా పెంచాలని, రైతు వేదికల వద్ద సరైన పర్యవేక్షణ ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. "రైతు కష్టాలు మాటల్లో కాదు, మైదానంలో కనిపిస్తున్నాయి. ఈ చిన్నారి సంఘటన ప్రభుత్వం కళ్లకు కట్టినట్లు నిజాన్ని చూపిస్తోంది" అని వ్యాఖ్యానించారు.

# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

**మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి**
**కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించంది**
**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్,సెప్టెంబర్9(జై భీమ్ న్యూస్):**

గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ ప్రక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.గ్రూప్-1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి-కై-న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ-జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు- జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ-జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

# సేవాపక్షం మండల కన్వీనర్‌గా ఆడెపు.విక్రమ్

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**



సెప్టెంబర్ 17 నా నరేంద్ర మోదీ 75 వ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ కమిటీ ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలకు అయినవోలు మండలం కన్వీనర్ గా ఆడెపు విక్రం, కొ కన్వీనర్లుగా తాటికాయల ఆనందం, పులి సాగర్ గౌడ్ నీ జిల్లా కన్వీనర్ కనుకుంట్ల రంజిత్ నియమించారు. ఈ బాధ్యత ఇచ్చిన జిల్లా కన్వీనర్ కనుకుంట్ల రంజిత్, మండల అధ్యక్షులు మాదాసు ప్రణయ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గిర్మాజీపేట ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ ఆటోనగర్ లోని గిర్మాజీపేట ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షయ పాత్ర వారిచే వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు రుచి గురించి అడిగి తెలుసుకుని, నిర్వాహకులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై హైస్కూల్ తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థుల తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల పఠన సామర్థ్యాన్ని పదిశీలించి, పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. మెరుగైన బోధన అందించుటకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల విద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే.. జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. మెరుగైన విద్య బోధించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డి.ఆర్. ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భోపాల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# జగన్ సీమ ద్రోహిగా మిగిలిపోవడం ఖాయం

**ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**అమరావతి,సెప్టెంబర్9(జై భీమ్ న్యూస్):**

మాజీ సీఎం జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. రాయలసీమలో జగన్‌కు ఒక్క ఓటు కూడా రాదని వ్యాఖ్యానించారు. రైతుల ముసుగుతో అన్నదాతలను వైకాపా దగా చేస్తోందని విమర్శించారు. యూరియా సంక్షోభం సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. రైతు సమస్యలపై చర్చించే ధైర్యం ఉంటే వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీలో అడుగుపెడితే ఆ పార్టీకి గంట సమయం ఎక్కువ ఇచ్చేందుకు సిద్ధమన్నారు. సంక్షోభాలను అవకాశంగా మలచుకోవడంలో సీఎం చంద్రబాబును మించినవారు లేరని ప్రశంసించారు. కరవు సీమలో కియా కార్లను పరుగెత్తించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. హంద్రీనీవాలో నీళ్లు పారించి సస్యశ్యామలం చేశారన్నారు. రానున్న రోజుల్లో రాయలసీమలో వైకాపా జీరోకి పడిపోనుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల దెబ్బ నుంచి వైకాపా ఇంకా కోలుకోలేదు. సూపర్ 6.. సూపర్ హిట్ సభకు అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం సంతోషం. జగన్ అరాచకాలపై ప్రజలకు ఇంకా కోపం పోలేదని సురేంద్రబాబు అన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సల్మాన్ బ్యాటిల్ ఆఫ్ గల్వాన్




### కల్నల్ సంతోష్ బాబుపాత్రలో కండలవీరుడు

బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వార్ డ్రామా 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' . ఈ సినిమాకు అపూర్వ లాఖియా దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బ్యూటీ- చిత్రాంగద సింగ్ కథానాయికగా నటించబోతుంది. సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం ఇది. భారతదేశం-చైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కబోతుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభించినట్లు- సల్మాన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఇక ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ తెలంగాణకు చెందిన వీర సైనికుడు, గల్వాన్ వీరుడు కల్నల్ సంతోష్ బాబు పాత్రలో నటించబోతున్నట్లు- సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# హైదరాబాద్, విజయవాడల్లో ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్స్

### హైదరాబాద్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా చిరు ?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'ఓజీ' సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ, అభిమానుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా, సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈ నెల 19న విజయవాడ, 21న హైదరాబాద్ లో రెండు భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్లు- నిర్వహించనున్నట్టు- సమాచారం. హైదరాబాద్ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశముందని సినీ వర్గాల్లో బలమైన చర్చ సాగుతోంది. తమ్ముడు పవన్ కళ్యాణ్ సినిమాకు అన్నయ్య చిరంజీవి వస్తే, అది మెగా ఫ్యాన్స్‌కి డబుల్ సెలబ్రేషన్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. చిరు-పవన్ కలిసి చాలా కాలం తరువాత ఒకే వేదికపై కనిపించనుండడం ఈ ఈవెంట్‌కు మరింత ప్రత్యేకతను తెస్తుంది. 'ఓజీ' పై అంచనాలు నేడు దేశీయ మార్కెట్‌లో మాత్రమే కాదు, విదేశాల్లో కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. నార్త్ అమెరికాలో ఇప్పటికే లక్షలాది టికెట్లు అడ్వాన్స్ బుకింగ్‌లో అమ్ముడవుతున్నాయి. అక్కడి డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఈ ఫిల్మ్ పెద్ద హిట్టు- అని ముందే ఊహిస్తున్నాయి. టీజర్, గ్లింప్స్, సాంగ్స్‌కు భారీ రెస్పాన్స్ రావడం వలన ఈ క్రేజ్ మరింత పెరిగింది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నట్టు- సమాచారం. అంతేకాదు, డ్యూయెల్ పాత్ర పోషించినట్టు- ఇండస్ట్రీ టాక్. ఈ చిత్రం ద్వారా పవన్ తన ఫ్యాన్స్‌కి మళ్లీ మాస్ ట్రీ-ట్ ఇవ్వాలని ఫిక్స్ అయిపోయాడు. ఇటీ-వల హరిహర వీరమల్లుతో నిరాశలో ఉన్న అభిమానులు, క్షఏ ద్వారా ఊపిరి పీల్చుకోవాలని భావిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా చేస్తున్నాయి . ఓజీ బ్యాగ్రౌండ్ స్కోర్ మరో లెవెల్‌లో ఉండబోతుందని టాక్. ఈ సినిమా కోసం థమన్ బాగానే హార్డ్ వర్క్ చేస్తున్నాడట.




# మమ్మేలను శత్రువుల్లా ఎందుకు చూస్తున్నారు

### మేమేం తప్పు చేశాం..నటుడు మోహన్ లాల్

అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ఇటీవల ఎన్నికయ్యారు. ఆమె కంటే ముందు ఆ పదవిలో ఉన్న మోహన్‌లాల్ తాను రాజీనామా చేసేందుకు దారితీసిన పరిస్థితుల గురించి తాజాగా మాట్లాడారు. తనతో పాటు, తన కార్యనిర్వాహక కమిటీ-లోని ఇతర సభ్యులను చాలామంది శత్రువుల్లా చూస్తున్నారన్నారు. అధ్యక్షుడు అనేది కేవలం ఒక పదవి. ఏదైనా సమస్య వస్తే దానికి అధ్యక్షుడు ఒక్కడే కారణమా? చాలామంది నాపై శత్రుత్వం పెంచుకున్నారు. అలా అని అందరూ నన్ను ద్వేషించారని నేను చెప్పడం లేదు. ఏదేమైనా నన్ను శత్రువులా ఎందుకు చూస్తున్నారో ఇప్పటికీ అర్థంకావడం లేదు. నాతోపాటు- రాజీనామా చేసిన ఇతర వ్యక్తులు తిరిగి కమిటీ-లోకి వస్తారా, లేదా అనేది పూర్తిగా వారి నిర్ణయం. అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్‌ను ఎన్నుకోవడం గొప్ప విషయం. ఎందుకంటే గతంలో మహిళలు చర్చించలేకపోయిన విషయాలు ఇప్పుడు వారు సంకోచం లేకుండా చర్చించుకోవచ్చు. 'అమ్మ'కు సపోర్ట్ ఇవ్వడానికి నేనెప్పుడూ సిద్ధంగానే ఉంటాను అని తెలిపారు. ఇక అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్‌కు నాయకత్వం వహించడానికి యువకులు ఎందుకు ముందుకురావడం లేదనే ప్రశ్నకు మోహన్‌లాల్ సమాధానమిచ్చారు. 'యువకులు ముందుకురావాలని మనం అనుకుంటే సరిపోదు. వారు బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. బహుశా వారికి అంత సహనం లేదేమో' అని తెలిపారు. మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ- గతేడాది ఓ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ చిత్ర సీమలో పనిచేసే మహిళలు క్యాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని ఆ నివేదికలో హేమ కమిటీ- పేర్కొంది. దీంతో అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అప్పటి అధ్యక్షుడు మోహన్‌లాల్ రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మంది సభ్యులు ఉన్న మొత్తం పాలక మండలి తమ పదవుల నుంచి వైదొలిగింది.





# యాక్సిడెంట్ వార్తలు అబద్ధం: నటి కాజల్

అగ్ర కథానాయిక కాజల్ అగర్వాల్‌కు యాక్సిడెంట్ అయిందని పరిస్థితి విషమంగా ఉందంటూ సోషల్ మీడియాలో కొన్ని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిపై కాజల్ స్పందించారు. తాను క్షేమంగానే ఉన్నానని ఆ వార్తలన్నీ రూమర్స్ మాత్రమేనని చెప్పారు. కాజల్‌కు యాక్సిడెంట్ అయిందనే వార్తలు సోమవారం సాయంత్రం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఆందోళన చెందిన అభిమానులు ఆమెను ట్యాగ్ చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. దీనిపై కాజల్ స్పందిస్తూ ఈ వార్తలను ఖండించారు. నిజం చెప్పాలంటే అవి చూసి నేను నవ్వుకున్నాను. ఎందుకంటే ఇంతకుమించిన ఫన్నీ న్యూస్ ఉండదు. అవన్నీ పూర్తి అవాస్తవం. దేవుడి దయ వల్ల నేను క్షేమంగా, సురక్షితంగా ఉన్నాను. ఇలాంటి తప్పుడు వార్తలు నమ్మొద్దు, ప్రచారం కూడా చేయొద్దని మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను. ఇలాంటి ఫేక్ న్యూస్‌లను షేర్ చేసే బదులు ఏవైనా నిజమైన వార్తలను నలుగురితో పంచుకోండి అంటూ నోట్ విడుదల చేశారు.

# ఎఐ సాయంతోల అశ్లీల కంటెంట్

హైకోర్టును ఆశ్రయించిన నటి ఐశ్వర్యారాయ్

బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. తన అనుమతి లేకుండా తన ఫోటోలతో పాటు- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించబడుతున్న అశ్లీల చిత్రాలను అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఐశ్వర్య పేర్కొంది. అయితే ఈ కేసు నేడు విచారణకు రాగా.. ఐశ్వర్య తరపున వాదించిన సీనియర్ అడ్వకేట్ సందీప్ సేథీ మాట్లాడుతూ.. ఐశ్వర్య రాయ్ చిత్రాలు కానీ, రూపం కానీ ఉపయోగించుకునే హక్కు ఎవరికీ లేదు. ఒక వ్యక్తి ఆమె పేరు ముఖాన్ని ఉపయోగించి ఆట ద్వారా డబ్బు సంపాదిస్తున్నాడు అని సేథీ వాదించారు. ఆమె పేరు రూపం ఎవరిదో లైంగిక కోరికలు తీర్చడానికి ఉపయోగించబడుతోంది. ఇది చాలా దురదృష్టకరం అని ఆయన కోర్టు ముందు పేర్కొన్నారు. అయితే ఐశ్వర్య పిటిషన్‌ని విచారించిన జస్టిస్ తేజస్ కరియా దీనిపై ప్రతివాదులకు వ్యతిరేకంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 7న జాయింట్ రిజిస్ట్రార్ ముందుకి.. ఆ తర్వాత జనవరి 15, 2026న కోర్టు ముందుకి వాయిదా వేసినట్లు- హైకోర్టు తెలిపింది.

